క్లుప్తంగా

పార్వతీనగర్ కాలనీలో వైద్య శిబిరం

పొందూరు: స్థానిక పార్వతీనగర్ కాలనీలో తాడివలస పీహెచ్‌సీ వైద్య సిబ్బంది బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కాలనీలో ముగ్గురు చిన్నారులకు వైరల్ ఫీవర్ సోకడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సాధారణ వ్యాధులు మాత్రమే ఉన్నాయని, వైరల్ ఫీవర్లు ఇతరులకు సోకలేదని హెల్త్ అసిస్టెంట్ రమేష్ తెలిపారు.

16న లోక్ అదాలత్

నరసన్నపేట: కేసులు త్వరితగతిన పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగకరమని, పోలీస్ అధికారులు చొరవ తీసుకోవాలని నరసన్నపేట సివిల్ జడ్జి సి.హరిప్రియ అన్నారు. మార్చి 16న నరసన్నపేటలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులు, న్యాయవాదులతో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఐ బూర ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ శాంతారావు

నరసన్నపేట: గుండవల్లిపేటలోని జ్యోతీరావు పూలే రెసిడెన్సియల్ స్కూల్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను అందుబాటులోనికి తీసుకువచ్చారు. వాటర్ ప్లాంట్‌ను ఏఎంఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ శాంతారావు బుధవారం ప్రారంభించారు. 500 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రిన్సిపాల్ రాయకన్న తెలిపారు.

రూ.6 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు



కుళాయిల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైస్ ఎంపీపీ తులసీవరప్రసాదరావు

కొత్తూరు: మండలంలోని కలిగాం గ్రామ పంచాయతీకి తాగునీటి సదుపాయం కల్పించేందుకు మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు బుధవారం భూమిపూజ చేశారు. సర్పంచ్ సనపల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రతీ గ్రామంలో దశల వారిగా తాగునీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కూన అర్జునరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే



పతాకావిష్కరణ చేస్తున్న యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్

పాతపట్నం: స్థానిక ఆల్‌ఆంధ్రా రోడ్డు కూడలి వద్ద టైలర్స్ డే సందర్భంగా సాయిదుర్గ టైలర్స్ యూనియన్ అధ్యక్షుడు కొంచాడ ప్రభాకర్ బుధవారం పతాక ఆవిష్కరణ చేశారు. యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ టైలర్లు అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. టైలర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని, ప్రతి సంవత్సరం ఈ ప్రభుత్వం టైలర్లకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. యూనియన్ సభ్యులు గుప్త, పసర రాము, బోడ నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరిపై రాముడి ఆశీస్సులు



కొమనాపల్లిలో పూజలు నిర్వహిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

జలుమూరు: గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం వల్ల ప్రజల్లో భక్తిభావం పెరుగుతోందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. కొమనాపల్లి, గొటివాడ పంచాయతీ అక్కివలసలో రామాలయాల ప్రతిష్ఠ కార్యక్రమాల్లో బుధవారం పాల్గొని మాట్లాడారు. ఆలయాల ఏర్పాటు వల్ల గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కలుగుతుందన్నారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే ఉజ్వల భవిత

సైన్స్‌తోనే ఉజ్వల భవిత సాధ్యమని పలువురు వక్తలు అన్నారు. జాతీయ సైన్స్ డేను బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ సృష్టికర్త సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులు తయారు చేసిన పలు రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. సైన్స్ గొప్పతనాన్ని ఉపాధ్యాయులు వివరించారు. సైన్స్‌పై అవగాహన పెంచి మూఢ నమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సైన్స్‌పై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస: గేటు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఎంఈఓ రాజేంద్రప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: భవిత పాఠశాలలో చిన్నారులు ప్రదర్శించిన ప్రాజెక్టులను వీక్షిస్తున్న ప్రవాస భారతీయురాలు ఎస్.జ్యోతిలక్ష్మి



సారవకోట: నవజేజ పాఠశాలలో విద్యార్థుల తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ అప్పలనాయుడు



జలుమూరు: లింగాలవలస ఉన్నత పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఉపాధాయులు



బూర్జ: ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు



పాతపట్నం: క్రియోన్స్ పాఠశాలలో ప్రయోగాలను తిలకిస్తున్న ఎంఈఓలు శ్రీధర్, తిరుమలరావు



నరసన్నపేట: సత్యవరం ఉన్నత పాఠశాలలో రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొత్తూరు: గులివిందలపేట ఎంపీపీ పాఠశాలలో ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



పొందూరు: లైదాం ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈఓలు రామరాజు, రాజారావు



ఆమదాలవలస రూరల్: తొగరాం డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ



నరసన్నపేట: నడగాం పాఠశాలలో సైన్స్ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లత



హిరమండలం: కేజీబీవీలో రామన్ చిత్రం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



పోలాకి: ఈదులవలస మోడల్ స్కూల్లో విద్యార్థుల ఆవిష్కరణలు

పేదల పక్షపాతి సీఎం జగన్

- ఎంతమంది జతకట్టినా మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం
- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



శిష్టుజగన్నాథపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని శిష్టుజగన్నాథపురం, టి.కొత్తూరు, బద్దుమర్రి గిరిజన గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుల దయ ఉంటేనే సంక్షేమ పథకాలు అందేవన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అలాంటి పరిస్థితి లేదన్నారు. అర్హత ఉంటే చాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంతమంది జతకట్టినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. అబద్ధపు హామీలు, మాయ మాటలు చెప్పే టీడీపీ, జనసేన నాయకులకు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి శ్రావణ్‌కుమార్, ఓం శ్రీక్రిష్ణ, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, పార్వతీశం, జమ్మయ్య, చలపతి, శ్రీను, శ్రీధర్, మన్మధరావు, తరుణ్, షణ్ముఖరావు, ఢిల్లేశ్వరరావు, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది పనితీరుపై పీడీ ఆగ్రహం

- సిరువాడలో పనులు చేసినట్లు రికార్డుల్లో నమోదు
- హాజరులో దిద్దుబాట్లు గుర్తింపు



మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

కొత్తూరు: ఉపాధి హామీ పథకాని సంబంధించి 16 విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. మండలంలోని 43 పంచాయతీల్లో 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు, 2024 జనవరి నెలలో ఈజీఎస్, ఐటీడీఏ, పీఆర్, ఎస్ఎస్ఏ శాఖల ద్వారా ఖర్చు చేసిన రూ.18.44 కోట్ల నిధుల వ్యయంపై గ్రామ సభల్లో ఆమోదించిన వివరాలను డీఆర్పీలు చదివి వినిపించారు. రికార్డుల నిర్వాహణపై పీడీ అసహనం వ్యక్తంచేశారు. సిరువాడ పంచాయతీలో చెరువు ఆక్రమణకు గురైనప్పటికీ.. చెరువు పేరుతో రూ.11 లక్షలు ఖర్చు చేసినట్లు గుర్తించామని ఎస్ఆర్‌సీపీ తిరుపతిరావు తెలిపారు. కోటి రూపాయలతో గొట్టిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించినప్పటికీ.. అందుకు సంబంధించిన కొలతల బుక్‌లను ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు తీసుకురాలేదన్నారు. పారాపురం పంచాయతీలో చేపట్టి ఉపాధి పనులకు సిబంధించిన హాజరులో దిద్దుబాట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. గురండిలో మస్టర్లలో వేతనదారుల సంతకాలు లేకపోయినప్పటికీ పనులకు వచ్చినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు. పలు పంచాయతీల్లో చేసిన పనికంటే ఎక్కువ కొలతలు వేశారన్నారు. పూర్తి నివేదిక పీడీకి అందజేస్తామన్నారు. మండలంలో సామాజిక తనిఖీలు ఈ నెల 13 నుంచి 27 తేదీ వరకు నిర్వహించారు. వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసారావు, ఎంపీడీఓ త్రివిక్రమ రావు, ఏపీఓ ప్రేమలత, జేఈ దుర్గాప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఏపీడీలు రాధ, మురళీకృష్ణ, హెచ్ఆర్ శ్రావణ్ పాల్గొన్నారు

ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు

ఆమదాలవలస రూరల్: ప్రకృతి వ్యవసాయ సాగుతోనే అధిక దిగుబడులు సాధించగలమని మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి అన్నారు. మండలంలో నిమ్మతొర్లాడ గ్రామంలో రైతులతో జీవామృతాన్ని బుధవారం తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు పంట కోసం జీవామృతాన్ని తయారు చేసుకోవడం వల్ల నేల సారవంతంగా మారి దిగుబడులు వస్తాయని సూచించారు. ప్రతీ వారం రోజులకు ఒకసారి ఎకరాకు 200 లీటర్ల జీవామృతాన్ని పిచికారీ చేసుకోవాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

వేలం పాట ఖరారు



వేలం పాట నిర్వహిస్తున్న డీఎల్‌పీఓ రమణ

పాతపట్నం:

స్థానిక పంచాయతీ కార్యాలయంలో రోజువారీ మార్కెట్, కార్ అండ్ బస్టాండ్, కబేళాకు సంబంధించిన వేలంపాటను డీఎల్‌పీఓ ఐ.వి.రమణ సమక్షంలో బుధవారం నిర్వహించారు. రోజువారీ మార్కెట్ రూ.2,06 లక్షలకు మల్లా ధనుంజయరావు, కారు అండ్ బస్టాండ్ రూ.2,65,100 లక్షలకు మల్లా ధనుంజయరావు వేలం పాడినట్లు ఈఓ టి.కూర్మారావు తెలిపారు. కబేళాను రూ.50,100 డోల నాగమణి దక్కించికున్నట్లు తెలిపారు. ఈఓపీఆర్డీ కృష్ణారావు, సర్పంచ్ శిర్ల వేణుకుమారి, వార్డు సభ్యులు సుధాకర్, దుర్గారావు, జోగారావు పాల్గొన్నారు.

జీడి మామిడితోటల్లో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మెళియాపుట్టి: మండలంలోని సవర కొళిగాం పంచాయతీ తంగిణి గ్రామంలో జీడి మామిడి తోటల్లో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గడ్డి కుప్పలు, జీడి, మామిడి, టేకు చెట్లు కాలిపోయాయి. పూత, పిందె దశలో ఉన్నప్పుడు ప్రమాదం జరగడంతో నష్టం ఎక్కువగా వాటిల్లినట్లు బాధితులు చెబుతున్నారు. పలాస అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. సుమారు మూడు ఎకరాలలో అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఇన్‌చార్జి వీఆర్‌వో కూర్మయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పక్కనే ఉన్న జర్రిభద్ర గ్రామంలో మినుము, పెసర పంటల చెత్తను కాల్చడంతో మంటలు వ్యాపించి ఉంటాయని గ్రామస్తులు చెబుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు: బుడితి సబ్ స్టేషన్ పరిధిలోని తిమడాం ఫీడర్‌లో గురువారం మరమ్మతులు చేయనున్నారు. ఈ మేరకు ఏఈ వి.వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిమడాం, పర్లాం, మాకివలస, గంగన్నపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హిరమండలం: ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కె.రాంబాబు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లును పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 10వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఐదేళ్ల నిండిన పేద పిల్లలకు ఒకటో తరగతిలో చేర్చుకుంటామన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కుటుంబానికి వార్షిక ఆదాయం రూ.1.20 లక్షల లోపు ఉండాలన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలకు విశేషస్పందన



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు, నిర్వాహకులు

సారవకోట: మండలంలోని మదనాపురం యువత, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించింది. జిల్లాలో వివిధ మండలాలల నుంచి 56 ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులకు హాజరయ్యారు. దీంట్లో 10 జట్లును ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు ఎంపిక చేసి పోటీలు నిర్వహించారు. జలుమూరు మండలం దరివాడ పాఠశాల ప్రథమ, సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి పాఠశాల ద్వితీయ, సారవకోట మండలం చీడిపూడి ప్రాథమిక పాఠశాల తృతీయ, కోటబొమ్మాళి మండలం దంత పాఠశాలకు కన్సొలేషన్ బహుమతిని సారవకోట ఎంఈఓలు రమణ, భూలక్ష్మి అందజేశారు.

రూ.17 లక్షలతో తాగునీటి సౌకర్యం



పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు, తదితరులు

ఆమదాలవలస: స్థానిక మున్సిపాలిటీ పరిధి, శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన గేదెలవానిపేట ప్రజల తాగునీటి అవసరాల కోసం పైపులైన్ నిర్మాణానికి రూ.17లక్షలను జిల్లా కలెక్టర్ ద్వారా మంత్రి ధర్మాన ప్రసాదరావు మంజూరు చేయించారు. ఈ నిధులతో ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి ఊసవానిపేట నుంచి పైప్‌లైన్ పనులు నిర్మాణం చేపట్టేందుకు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, మున్సిపల్ అధికారులు బుధవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. తాగునీటి ఇబ్బందులు పడుతున్నామని వార్డు మాజీ కౌన్సిలర్ సాదు కామేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ దృష్టికి గేదెలవానిపేట ప్రజలు తీసుకువచ్చారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో నిధుల కొరత ఉందని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ చెప్పడంతో మంత్రి ధర్మాన ప్రసాదరావును వీరు సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించారు. గేదెలవానిపేట వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన గ్రామాల్లో రహదారుల పరిశీలన

మెళియాపుట్టి: ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి ఆదేశాల మేరకు గిరిజన గ్రామాల్లో రహదారులను పరిశీలించినట్లు టెక్కలి ఏపీడీ శైలజ అన్నారు. మండలంలోని హడ్డివాడ, కేరాసింగి తదితర గ్రామాల రహదారుల నాణ్యతను బుధవారం పరిశీలించి కొలతలను తీయించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల రహదారి కష్టాలను తీర్చడానికి కోట్ల రూపాయిలు వెచ్చించిందన్నారు. అన్ని రహదారులను పరిశీలించి పీఓకు నివేదిక అందజేస్తానని ఏపీడీ తెలిపారు. కేరాసింగి గ్రామ పంచాయతీలో గిరిజనుల పోడు భూముల్లో ఉపాధి హామీ ద్వారా నిర్మాణం చేపడుతున్న రాతికట్టలను పరిశీలించారు. వాటి ద్వారా పోడు వ్యవసాయానికి జరగనున్న లబ్ధిని రైతులకు వివరించారు. ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, పలువురు ఇంజినీరింగ్ సహాయకులు, క్షేత్ర, సాంకేతిక సహాయకులు ఉన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

నరసన్నపేట: దేవాది, ఉర్లాం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మార్గం సుగమమం అయింది. కోమర్తి–ఉర్లాం మధ్య గడిచిన వారం రోజులుగా ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక విద్యుత్ లైన్ పనులు బుధవారంతో పూర్తయ్యాయి. సాయంత్రం ఏపీఈపీడీసీఎల్ కనస్ట్రక్షన్ ఈఈ ఆనందరావు, టెక్కలి డివిజన్ ఈఈ శంకరరావు నూతన విద్యుత్ లైన్ చార్జి చేసి వినియోగంలోనికి తెచ్చారు. ఇక నుంచి వ్యవసాయానికి, గృహాలకు వేర్వేరుగా విద్యుత్ సరఫరా కానుంది. దీంతో గృహాలకు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. డీఈ కేవీ జగదీష్, ఏఈ కె.విజయదుర్గ, ఉర్లాం ఇన్‌చార్జి ఏఈ పల్లి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.